326)శంకరాభరణం

ప॥ ఇంతకంటే నేమిసేసే మిదే మా మానసపూజ। సంతతము నీవు తొల్లే సర్వసంపన్నుడవు॥

చ॥ అంతర్యామివైన మీకు నావాహన మదివో। అంతటా విష్ణుడ మీకు నాసనము వేసినది।

**********************************************************************************************************



**********************************************************************************************************

పంతపుకోనేరే మీకు బలుమారు నర్ఘ్యము। చెంతనే గంగాజలముచల్లేమీకు బాద్యము॥

చ॥ జలధు లన్నియును నాచమవియ్యము మీకు। అల యా వరుణజల మిదియే స్నానము।
పలనుగా మీమహిమలే వస్త్రాభరణములు। అల వేదములే మీకు యజ్ఞోపవీతములు॥

చ॥ ఇరవుగ గుబ్బతొల్లిచ్చినదే మీకు గంధము। ధర మాలాకారునిపూదండలే మీకు పువ్వులు।
ఉరుగతి మౌనులహోమమే మీకు ధూపము తిరమైన మీకు రవితేజమే దీపము॥

చ॥ నానామృతములే మీకు నైవేద్యతాంబూలములు। పూనినభక్తి షోడశోపచారములు।
ఆనుక శ్రీవేంకటేశ అలమేల్మంగపతివి। తానకపుజపములే తగ మీకు నుతులు॥